పూర్వం గోదావరి నదీతీరంలో ఒక అగ్రహారం ఉండేది. ఆ అగ్రహారంలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు మంత్రశాస్త్రంలో చాలా గట్టి వాడు. అయినప్పటికీ, గొప్ప దరిద్రుడు. ప్రతి రోజూ బిచ్చమెత్తుకుంటూ కుటుంబ కాలక్షేపం చేసుకుంటూండేవాడు. ఆ ఊళ్ళోనే కోటీశ్వరుడయిన ఒక వైశ్యుడున్నాడు. పిల్లికి బిచ్చం పెట్టకుండా అమితమయిన వడ్డీలకు అప్పు లిస్తూ ఆ వైశ్యుడు ధనాన్ని పోగు చేస్తున్నాడు. ఇలా ఉండగా ఒకనాడా బ్రాహ్మడికి అర్జెంటుగా పది రూపాయ లవసర మొచ్చాయి. ఇరుగు పొరుగుల నెవళ్ళ నడిగినా లేదన్నారు. చివర కత డా వైశ్యుడి దగ్గరి కొచ్చి, "కావలసిన వడ్డీ ఇస్తాను, పది రూపాయలు అప్పుగా ఇ"మ్మన్నాడు. వైశ్యు డా బ్రాహ్మణ్ణి చూసి, "వడ్డీ కాదు గదా అసలు మాత్రం ను వ్వెలా గియ్యగలవయ్యా" అన్నాడు వెటకారంగా.

"రోజు లెప్పుడూ ఒక్కలాగుండవు. రేపెలా గుంటుందో ఎవ్వళ్ళం చెప్పలేం. నెలలోపున నాకు ధనం కలిగే అవకాశ ముంది, అప్పుడు ఇచ్చి వేస్తాను" అన్నాడు బ్రాహ్మడు వినయంగా. "నీకు ధనం కలగడం, నేను బిచ్చమెత్తుకోవడం—ఈ రెండూ ఈ జన్మలో జరిగేవి కావు. అయినా, ప్రాధేయపడుతున్నావు కాబట్టి ఇస్తున్నా. ఈ పది రూపాయలు సరిగ్గా నెల దినములు పండేసరికి వడ్డీతో సహా ఇచ్చి వేయాలి. నెలకు ఒక రోజు దాటినా నా డబ్బు నా కిచ్చివేసి పది రోజులు నా పొలంలో పని చెయ్యాలి. అలా గిష్టమయితే పట్టుకెళ్ళు" అన్నాడు వైశ్యుడు.


బ్రాహ్మడు గత్యంతరం లేక వైశ్యుడి షరతుల కంగీకరించి డబ్బు పట్టుకెళ్ళాడు. మరో నాలుగు రోజులు గడిచేసరికి వైశ్యుడి పెళ్ళాన్ని ఒక భూత మావహించింది. అది ఆమెను నానా హింసలూ పెడుతూ ఇంట్లో ఉన్న విలువగల వస్తువుల నన్నింటినీ పాడు చేయడం ప్రారంభించింది. వైశ్యుడు భయపడి ఈ సంగతి నలుగురి చెవినీ వేశాడు. వాళ్ళు ఆ భూతాన్ని

ఈ పరిస్థితుల్లో వాళ్ళు తూర్పు దీవికి ఏం పంపగలరు?

పైరు చేసుకొన్న ఆహార పదార్థాలు చెల్లిపోగానే తూర్పు దీవిలోని జనం వస్తులు పడవలసిన స్థితి వచ్చింది. చివరకు వాళ్ళు పశ్చిమ ద్వీపం పోయి అక్కడ తామే ఆహార ధాన్యాలు పండించాలి అన్న నిశ్చయానికి వచ్చారు.

పశ్చిమ ద్వీపంలో ప్రవేశించిన తూర్పు దీవి వాళ్ళు అక్కడ మిగిలి ఉన్న కొద్దిమందిని చంపి వాళ్ళ భూమిని, పశు సంపదను దోచుకొన్నారు. కాని, వాళ్ళకి వ్యవసాయ పద్ధతులుగాని, పశు పోషణను గురించిన మెళకువలు గాని ఏమీ తెలియకపోవడంతో మిగిలి ఉన్న కొది గోవులూ కూడా ఒక్కొక్కటిగా అన్నీ చచ్చిపోయాయి. పచ్చటి పైరులతో ముచ్చటగా ఉండే పడమటి దీవి క్రమంగా పాడయిపోయింది. తూర్పు ద్వీప వాసులు తమ తప్పు తెలుసుకొనేసరికి కాలం మించి పోయింది.

క్రమంగా వాళ్ళు తిండి లేక రోగాల పాలై నశించి పోయారు. కొంత కాలం గడిచేసరికి ఆ దీవులలో మానవ జాతి నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకు పోయింది. ★




# ముత్యాల సరం

తా నప్పిచ్చిన బ్రాహ్మడు పోగొట్టగలడనీ, అతడు మంత్ర శాస్త్రంలో చాలా దిట్ట అనీ చెప్పారు.

వెంటనే వైశ్యుడు బ్రాహ్మ డింటికి వచ్చి తన భార్యకు భూత మావహించిందనీ, దానిని బాగుచేస్తే తన కివ్వవలసిన పది రూపాయలకు వడ్డీ ప్రతిఫలంగా

## భైరి సత్యనారాయణ

చూసుకొమ్మనీ చెప్పాడు. ఆ మాటను విన్న బ్రాహ్మడు మనసులోనే మండిపడి, "అయ్యా, ఆ భూతం అంత స్వల్పంగా పోయేది కాదు. అది దరిద్రపు భూతం, దానికి పదివేల రూపాయలిస్తే గాని పోదు" అన్నాడు. పదివే లనేసరికి వైశ్యుడికి ప్రాణాలు పైకి పోయాయి. అయినా, భార్య గనుక తప్పనిసరిగా "అలాగే ఇచ్చుకుంటాను, వచ్చి బాగు చేయండి" అన్నాడు. బ్రాహ్మడు లేచి నిలబడి వైశ్యుడితో, "నువ్వు నా కప్పిచ్చిన పది రూపాయలు, దాని వడ్డీ అందులో తీసుకొని మిగిలిన డబ్బు నా కిచ్చేయి. నే నిప్పుడు భూతాన్ని వంపించేసినా అది మళ్ళీ రేపు వచ్చి నిన్ను పట్టుకోవచ్చు. అలా జరగకుండా ఉండాలి అంటే, నేను రోజూ బిచ్చమెత్తుకునే చెంబు పట్టుకుని పది రోజులు వరసగా బిచ్చమెత్తి ఆ వచ్చిన బియ్యం నా ఇంట్లో పొయ్యాలి. అలా గిష్టమైతేనే వస్తాను" అన్నాడు.

వైశ్యుడు మనస్సులో ఏడుస్తూ బ్రాహ్మడి షరతుల కొప్పుకుని అతణ్ణి ఇంటికి తీసుకెళ్ళి భార్య నావహించిన భూతాన్ని వదలగొట్టుకున్నాడు.

తరవాత పది రోజులపాటు బ్రాహ్మడు బిచ్చమెత్తుకునే చెంబు పట్టుకుని బిచ్చమెత్తి బియ్యం బ్రాహ్మడి కిచ్చుకున్నాడు.

"గర్వించువారికి ఘనత రా దెప్పుడు
సర్వంబు పరులకు సర్వంబు జెలుచు."

పూర్వమొక ఊళ్ళో రంగయ్య, కిష్టయ్య అని ఇద్దరు స్నేహితులు ఉండేవారు. రంగయ్య మంచివాడు. కిష్టయ్య మాత్రం కొంటెవాడు. ఒకనాడు వాళ్ళిద్దరూ ఆ ఊరి చివర గల రాజాగారి పువ్వుల తోటవైపు వెళ్ళారు. ఆ తోటలో పూలచెట్లతోపాటు కొన్ని జామచెట్లుకూడా ఉన్నాయి. ఆ జామచెట్లనిండా పండ్లు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయి.

ఆ పండ్లను చూసిన కిష్టయ్య రంగయ్యతో "ఆ పండ్లు కొంచెం కోసుకుందామా?" అన్నాడు. "తప్పు తప్పు. ఈ తోట రాజాగారిది, ఎవళ్ళయినా చూస్తే కొంప మునుగుతుంది" అన్నాడు రంగయ్య. "పరవాలేదులేవోయ్, నే నున్నాను నీ కెందు" కంటూ బలవంతంగా రంగయ్యను తోటలోనికి లాక్కెళ్ళాడు కిష్టయ్య.

కిష్టయ్య చెట్టెక్కి పళ్ళు కోసి కిందపడేస్తూ "అవిజాగ్రత్తగానీ జేబులోదాచు" అన్నాడు రంగయ్యతో. రంగయ్య భయపడుతూ నాలుగు వైపులా చూసి పళ్ళను జేబులో పెట్టాడు. కిష్టయ్య చెట్టు దిగి రంగయ్యతో కలిసి తోటలోనుంచి బయటికి వస్తూండగా తోటమాలి ఆ ఇద్దర్నీ పట్టుకున్నాడు. కిష్టయ్య ధైర్యంగా ఉన్నా, రంగయ్య మాత్రం భయపడుతున్నాడు.

"ఏయ్, తోటలో పళ్ళు దొంగతనం చేశారా?" అన్నాడు తోటమాలి. "అబ్బే, మేమేం చెయ్యలేదు, కావలిస్తే చూసుకో" అన్నాడు కిష్టయ్య. తోటమాలి కిష్టయ్య జేబులు తనిఖీ చేసి తరవాత రంగయ్య జేబులు చూసేసరికి వాడి జేబులో పళ్ళు దొరికాయి.

రంగయ్య పళ్ళు దొంగతనం చేశాడని పళ్ళతో సహా రంగయ్యను రాజాగారి ఎదుటపెట్టాడు తోటమాలి.

రంగయ్య చిన్ని పళ్ళు దొంగిలించాడో అన్ని కొరడా దెబ్బలు కొట్టమని తోటమాలికి ఆజ్ఞాపించాడు రాజు.

"దుష్టుల స్నేహంబు దోషగు చేకూర్చి
కష్టాల కదియేను కారణంబగును." ★